

బీఆర్ఎస్‌లో చేరిన వారితో స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

జఫర్‌గఢ్, నవంబర్ 22 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో బుధవారం చేరారు. నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కడియం శ్రీహరి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎండీ హబీబ్‌ఖాన్, సీనియర్ నాయకులు మంగళపల్లి అంజయ్య ఆధ్వర్యంలో 15 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హబీబ్‌ఖాన్, అంజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి చేస్తున్న కృషికి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి నాయకత్వానికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సీహెచ్ నరేందర్‌రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, కుల్లా మోహన్‌రావు, ఎండీ నజీర్, కోత్వాల కుమార్, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఎం.నర్సింగం, ఏఎంసీ డైరెక్టర్ తాటికాయల వరుణ్, మండల నాయకులు స్వామి, నాగరాజు, కృష్ణ, నర్సింగం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

బిజినెస్ ఆఫర్

★ నో రిస్క్ మీ పెట్టుబడికి 10% ఆదాయం ప్రతి రోజు పొందండి (డైలీ సేల్స్ ప్రోడక్ట్) వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు & కిరాణా ప్రోడక్ట్ వ్యాపారం కొరకు 2 లక్షలు ఇన్వెస్ట్ చేయువారు సంప్రదించండి. ల్యాండ్ పేపర్లు సెక్యూరిటి ఇవ్వబడును. సెల్: 8143909459
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA: 9182777563, 9182777618, 9182777213
WARANAGAL: 9182777556, 9182777557, 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# వాన నీటిని ఒడిసిపట్టి..

- సీఎం కేసీఆర్ సహకారంతో వాగులపై 28 చెక్‌డ్యాముల నిర్మాణం
- పాలకుర్తి నియోజకవర్గంలో 35 వేల ఎకరాలకు సాగునీరు
- మంత్రి ఎర్రబెల్లి కృషితో సస్యశ్యామలం



దేవరుప్పులలో నిర్మించిన చెక్‌డ్యాము వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద (ఫైల్)

దేవరుప్పుల, నవంబర్ 22 : ఎప్పుడు ప్రగతిభవన్‌కు వెళ్లినా చేతుల్లో చెక్‌డ్యాములకు సంబంధించిన ఫైలే.. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి ఎర్రబెల్లిని చూడగానే 'వచ్చాడయ్యా.. చెక్‌డ్యాముల రావు..' అని సంబోదన.. పాలకుర్తి నియోజకవర్గంలో సాగునీటి కోసం నిత్యం పరితపించే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాను గెలిచిన మొదట్లో సాగునీరు లేక పడావు పడ్డ పొలాలు, రైతు కుటుంబాల వలసలు.. ఇళ్లకు తాళాలు చూసి చలించిపోయిన రోజులు.. నియోజకవర్గ రైతులకు ఎలాగైనా సాగునీటి సమస్యను పరిష్కరించాలనే ధ్యేయంతో కృషి చేశారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టి సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యమిచ్చారు, చిన్ననీటి వనరులపై దృష్టి పెట్టడడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నాడు టీడీపీని టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. ఎర్రబెల్లికి మంత్రి పదవి ఇస్తానని సీఎం కేసీఆర్ ఆహ్వానించినా ' పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలి సార్.. ' అని అడిగి చెక్‌డ్యాములకు నిధులు తెచ్చారు. 2014 నుంచి నియోజకవర్గంలోని వాగులపై 28 చెక్‌డ్యాములు నిర్మించి 35 వేల ఎకరాలకు సాగునీరందిస్తున్నారు. మరో 6 చెక్‌డ్యాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈనెల 14న తొర్రూరులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మంత్రి ఎర్రబెల్లిని చెక్‌డ్యాముల రావు అని సంబోధించడం విశేషం.

**చెక్‌డ్యాముల నిర్మాణంలో పాలకుర్తి టాప్**

పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల, పెదవంగర, తొర్రూరు, రాయపర్తి మండలాల్లో ఎనిమిదేళ్లలో 28 చెక్‌డ్యాముల నిర్మాణం పూర్తి చేశారు. దీంతో వాగుల పరివాహక ప్రాంతాల్లో 20 మీటర్లలోతున ఉన్న భూగర్భ జలాలు నేడు 5 మీటర్ల లోతులోనే ఉన్నాయి. ప్రతి చెక్‌డ్యాం వద్ద కనీసం 500 ఎకరాలు, రెండు పంటలు సాగులోకి రాగా రైతులు సుభిక్షంగా ఉన్నారు. అధికారిక లెక్కల ప్రకారం 35 వేల ఎకరాలు సాగులోకి వచ్చినట్లు సమాచారం. వానకాలంలో చెక్‌డ్యాములు అలుగు దుంకుతున్న సమయంలో ఈ వాగులు నదులను తలపిస్తున్నాయి. కిలోమీటర్ల మేర నిలిచిన బ్యాక్ వాటర్ జీవనదులను గుర్తుకు తెస్తున్నది.

**బీడు భూములు సస్యశ్యామలం..**

యశ్వంతాపూర్ వాగుపై దేవరుప్పుల మండలంలో 9 చెక్‌డ్యాములు నిర్మించగా అవి ఫలితాన్నిస్తున్నాయి. దేవరుప్పులలో రూ. 4.8 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 355 ఎకరాలు ఆయకట్టుకు నీరందుతున్నది. కడవెండిలో రూ. 4.6 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 363 ఎకరాలకు నీరందుతున్నది. పెదమడూరులో రూ. 4.1 కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాముతో 337 ఎకరాలు, చిన్నమడూరు వాగుపై రూ. 2.74 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 361 ఎకరాలకు, రాంభోజీగూడెంలో రూ. 4.4 కోట్లతో చెక్‌డ్యాము, గొల్లపల్లిలో రూ. 5.65 కోట్లతో చెక్‌డ్యాము, కోలుకొండలో రూ. 3.87 కోట్లతో చెక్‌డ్యాము, చౌడూరులో రూ. 4.37 కోట్లతో చెక్‌డ్యాముల నిర్మాణం జరిగింది. కొడకండ్లలో బయ్యన్న వాగుపై రూ. 2.69 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 220 ఎకరాల ఆయకట్టు, నర్సింగాపురంలో రూ. 2.38 కోట్లతో చెక్‌డ్యాము, నర్సింగాపురంలో రూ.2.38 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించారు. తొర్రూరు మండలంలోని ఆకేరు వాగుపై బొమ్మెకల్‌లో రూ.5.3 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 250 ఎకరాలు స్థిరీకరించబడింది. హరపిరాలలో రూ. 4.2 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 140 ఎకరాలకు సాగునీరందుతున్నది. కర్కాలలో రూ.4,45 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించగా 180 ఎకరాలు, జమస్థాన్‌పూర్‌లో రూ. 5 కోట్లతో చెక్‌డ్యాము, అదే గ్రామంలో మరో చెక్‌డ్యాము రూ.4 కోట్లతో, సోమారంలో రూ.4.5 కోట్లతో, గుర్తూరులో రూ. 4.6 కోట్లతో, కంఠాయపాలెంలో రూ. 5.9 కోట్లతో, సోమారపు తండాలో రూ. 7.38 కోట్లతో, చీకటాయపాలెంలో రూ. 3.96 కోట్లతో, కర్కాలలో రూ. 3.3 కోట్లతో చెక్‌డ్యాములు నిర్మించారు. పెదవంగర మండలంలో పాలేరు వాగుపై వడ్డేకొత్తపల్లి వద్ద రూ. 2.56 కోట్లతో చెక్‌డ్యాము, పోచారంలో రూ. 4.1 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించారు. పాలకుర్తి మండలం దర్దేపల్లి వద్ద రూ. 1.72 కోట్లతో, బమ్మెర వాగుపై రూ. 1.5 కోట్లతో చెక్‌డ్యాము నిర్మించారు. రాయపర్తి మండలం ఆకేరు వాగుపై బంధనపల్లి వద్ద రూ. 3.06 కోట్లతో, కొత్తూరులో రూ.3.10 కోట్లతో చెక్‌డ్యాములు నిర్మించారు. వీటితోపాటు మరో ఆరు చెక్‌డ్యాముల నిర్మాణానికి నిధులు మంజూరవగా టెండర్ దశలో ఉన్నాయి. వీటిలో తొర్రూరులో ఆకేరు వాగుపై పాతగుర్తూరు మాటు వద్ద రూ. 4 కోట్లతో, కొడకండ్లలో రెండు, నర్సింగాపురంలో మరో చెక్‌డ్యాము నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పాలకుర్తి మండలం చిన్నవాగుపై వల్మిడి వద్ద రెండు చెక్‌డ్యాములను ఒక్కొక్కటి రూ. 4 కోట్లతో నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

- బూత్‌ల వారీగా ఈవీఎంలు
- ప్రతి ఓటరుకు ఎపిక్‌కార్డు పంపిణీ
- 26వ తేదీ వరకు పోస్టల్ ఓటింగ్
- జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య,

జనగామ, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ నెల 30న జరిగే పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో వరంగల్ వెస్ట్ జోన్ డీసీపీ సీతారాంతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. పోలింగ్, కౌంటింగ్ కోసం చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. జిల్లాలో 53 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని తెలిఆరు. వీరిలో జనగామ శాసనసభ స్థానం నుంచి 19 మంది, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 19 మంది, పాలకుర్తి నుంచి 15 మంది పోటీ పడుతున్నారని శివలింగయ్య చెప్పారు. ఈసారి కొత్తగా ఈవీఎంలపై పోటీ చేసే అభ్యర్థి పేరు, పక్కనే స్టాంప్‌సైజు ఫొటో కూడా ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 7,37,753 మంది ఓటర్లకుగానూ 3,67,143 మంది పురుషులు, 3,70,590 మంది మహిళలు, 20 మంది ఇతరులు ఉన్నారు. జనగామ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,37,108 మంది ఉండగా, 1,18,160 మంది పురుషులు, 1,18,939 మహిళలు, 9 మంది థర్డ్‌జెండర్ ఓటర్లు, స్టేషన్‌ఘన్‌పూర్ సెగ్మెంట్‌లో మొత్తం ఓటర్లు 2,49,155 మందికిగాను పురుషులు 1,23.675 మంది, మహిళలు 1,25,479 మంది, థర్డ్‌జెండర్ ఓటరు ఒకరు ఉన్నారు. పాలకుర్తి సెగ్మెంట్‌లో మొత్తం ఓటర్లు 2,51,490కి గాను పురుషులు 1,25,308 మంది, మహిళలు 1,26,172 మంది, 10 మంది థర్డ్ జెండర్ ఉన్నారని కలెక్టర్ చెప్పారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తయినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న తెలంగాణలోని 23 జిల్లాల పరిధిలోని 69 నియోజకవర్గాలకు చెందిన 1706 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ఇందులో జనగామ అసెంబ్లీ పరిధిలో 830 మంది, స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలో 442 మంది, పాలకుర్తి పరిధిలో 434 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌కు 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఇప్పటికే ఆయా ఆర్వో కేంద్రాల్లో పోస్టల్ ఓటింగ్ స్వీకరిస్తున్నారని శివలింగయ్య పేర్కొన్నారు. ఈనెల 25, 26 తేదీల్లో ఆర్వో కేంద్రాల్లో సిబ్బందికి నిర్వహించే శిక్షణలో కూడా పోస్టల్ ఓట్లు వేయవచ్చన్నారు.

**జిల్లాలో 861 పోలింగ్ కేంద్రాలు..**

జిల్లా వ్యాప్తంగా 861 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈసారి కొత్తగా నాలుగు పోలింగ్ కేంద్రాలు పెరిగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య వివరించారు. జిల్లాలో యువ ఓటర్ల శాతం పెరిగిందని, 80 ఏండ్లకు పైబడిన వారు 14,275 మంది, దివ్యాంగులు 15,930 మంది ఉన్నారని చెప్పారు. దివ్యాంగులకు పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, వీల్ చైర్లు, ఉచితంగా వాహన సౌకర్యం, క్యూలైన్‌లో కాకుండా నేరుగా ఓటేయవచ్చన్నారు. జిల్లాకు ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, ఎన్నికల సామగ్రి సిద్ధమైందని, ఈనెల 29న జిల్లాలోని మూడు ఆర్వో కేంద్రాల నుంచి సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ చేసి అదేరోజు మధ్యాహ్నం నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుస్తామని చెప్పారు. 30న పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా ఆర్వో కేంద్రాల నుంచి ఈవీఎంలు స్వీకరించి కౌంటింగ్ కేంద్రానికి తరలిస్తామని వివరించారు.

**ప్రతి సెగ్మెంట్‌కు 3 కంపెనీల బీఎస్ఎఫ్ ఫోర్స్..**

జిల్లాలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వరంగల్ వెస్ట్ జోన్ డీసీపీ సీతారాం వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 3 కంపెనీల చొప్పున ఒక్కో కంపెనీ నుంచి 76 నుంచి 77 మంది త్రిపురకు చెందిన బీఎస్ఎఫ్ బలగాలు ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణకు వస్తున్నాయని చెప్పారు. 11 చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాల లైవ్ నడుమ ఇప్పటి వరకు రూ.6.71 కోట్ల నగదు, బంగారం, వెండి, ఇతర మత్తుమందు సీజ్ చేశామని వివరించారు. జిల్లాలో 600 మందిని బైండోవర్ చేస్తే ఈసారి 4 వేల మందిని బైండోవర్ చేశామని డీసీపీ చెప్పారు. డిసెంబర్ 3న మూడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరిగే పెంబర్తి వీబీఐటీ కళాశాల ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకొని బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.